క్లుప్తంగా

రైలు మార్గం మంజూరు చేయాలి
ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు: దీర్ఘకాలంగా వెనుకబడిన తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి రైలు మార్గం మంజూరు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. తిరువూరుకు చుట్టుపక్కల ఉన్న పట్టణాలన్నింటికీ రైలు సౌకర్యం ఉందని, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన తిరువూరు అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతోకాలంగా ప్రతిపాదనలకే పరిమితమైన కొండపల్లి–కొత్తగూడెం రైలుమార్గాన్ని నూతన అమరావతి రైలు మార్గంతో అనుసంధానిస్తే ఎంతో అనువుగా ఉంటుందని చెప్పారు.

వైభవంగా చెన్నారాయుడి సేవ



చాట్రాయి: సూరంపాలెం ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం 110 దైవాలతో చెన్నారాయుడు సేవ ఘనంగా నిర్వహించారు. కార్తిక మాసం సందర్భంగా కారంపూడి పీఠాధిపతి పిడుగు చెన్నకేశవ ఆధ్వర్యంలో ఎన్టీఆర్, ఖమ్మం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 110 దైవాలతో వేలాదిమంది భక్తులతో సూరంపాలెం నుంచి చనుబండ శ్రీ కోదండ రామాలయం వరకు సేవ చేస్తూ మేళతాళాల మధ్య దైవాలను ఊరేగించారు.

సాహిత్య, లలిత కళల్లో విద్యార్థుల ప్రతిభ

చాట్రాయి: సీఎస్ఏ 14వ సాహిత్య లలిత కళల పోటీల్లో మండలంలోని చాట్రాయి ఆర్సీఎం యూపీ స్కూల్ విద్యార్థులు విజేతగా నిలిచారు. ఈ నెల 16, 17 తేదీల్లో మంగళగిరి నిర్మల పాఠశాలలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఈ పోటీల్లో కేటగిరి–3లో ప్రతిభ కనబర్చారు. వీరిని యూపీ స్కూల్ హెచ్ఎం సిస్టర్ పెరియ నాయకి, కరస్పాండెంట్ సిస్టర్లు పోల్, జెసింత అభినందించారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మైలవరం: జాతీయ ఫెన్సింగ్ పోటీలకు మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికయ్యారని కళాశాల పీడీ మేజర్ మన్నే స్వామి తెలిపారు. కళాశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఏ చదువుతున్న సీతయ్య కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడన్నారు. త్వరలో జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. విద్యార్థి సీతయ్యను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన



ఆగిరిపల్లి: మామిడిలో పూత నుంచి కాపు దశ వరకు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటించాలని శాస్త్రవేత్త కనక మహాలక్ష్మి అన్నారు. ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లిలో పంట దిగుబడిపై పాటించాల్సిన జాగ్రత్తలపై రైతు సేవా కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. మండల ఉద్యాన శాఖాధికారి జ్యోతి ప్రియాంక మాట్లాడుతూ మామిడి రైతులు తమ పంటకు వాతావరణ ఆధారిత బీమా చేసుకోవాలన్నారు. ఎకరాకు రూ.2,250 బీమాకు రైతులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టండి
సీపీఎం నేత ప్రసాద్

ఆగిరిపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాద్ అన్నారు. సీపీఎం ఆగిరిపల్లి మండల మహాసభ బుధవారం ఆగిరిపల్లి సుందరయ్య నిలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తిరస్కరించాలని, నిత్యావసరాల ధరలను నియంత్రించాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని సభలో తీర్మానించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

మైలవరం: వెల్వడం గ్రామానికి చెందిన పాదిలి చంటి అనధికారికంగా మద్యం అమ్ముతుండగా అతని నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలో బుధవారం దాడులు నిర్వహించామన్నారు. ఐదుగురు పాత ముద్దాయిలను జి.కొండూరు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని చెప్పారు. దాడుల్లో ఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా నాటు పొగాకు సాగు

- ఇసుక నేలలు అనుకూలం
- నూజివీడులో 600 ఎకరాల్లో సాగు
- అధిక లాభాలతో ఆసక్తి



పోతురెడ్డిపల్లిలో నాటేందుకు సిద్ధంగా ఉన్న పొగాకు నారుమడి



బోర్వంచలో రైతులు సాగు చేసిన నాటు పొగాకు

నూజివీడు: రబీ సీజన్‌లో భాగంగా నియోజకవర్గంలో రైతులు నాటు పొగాకు సాగు చేపట్టారు. నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల్లో అక్టోబర్ నుంచి నాటు పొగాకు సాగు చేయడం ఆనవాయితీగా వస్తోంది. నాటు పొగాకు సాగుకు ఇసుక నేలలు అనుకూలమైనవి. ఈ నేలల్లో అక్టోబర్ ప్రారంభంలో పొగాకు నారుమడులు పోసి ఆ తరువాత పొలాలను సిద్ధం చేసి పొగాకు మొక్కలు నాటుతారు. కొద్దిరోజులుగా పొగాకు సాగు పనులు గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి, బోర్వంచ, కొన్నంగుంట, కొత్తూరు తదితర గ్రామాలు, ముసునూరు మండలం ముసునూరు, సింహాద్రిపురం, కొర్లగుంట, కాట్రేనిపాడు, గోపవరం, గుడిపాడు, గుళ్లపాడు తదితర గ్రామాలు, చాట్రాయి మండలం జనార్దనవరం, ఆరుగొలనుపేట, తుమ్మగూడెం, చిత్తపూరు, కొత్తగూడెం, మర్లపాలెం, సోమవరం గ్రామాలు, ఆగిరిపల్లి మండలం ఈదర, శోభనాపురం, అడవినెక్కలం, కొత్తసూరవరం, పాత సూరవరం, చిన్నాగిరిపల్లి, తోటపల్లి తదితర గ్రామాల్లో నాటు పొగాకు సాగు చేస్తున్నారు. దాదాపు 600 ఎకరాల్లో నాటు పొగాకు సాగవుతోంది. సుమారు ఐదు నెలల్లోనే చేతికి వచ్చే పంటతో ఆదాయం కూడా బాగుంటుంది. ఎకరాకు రూ. 50 వేల నుంచి లక్ష వరకు ఆదాయం లభిస్తుండటం, ఇక్కడి నేలలు సాగుకు అనుకూలంగా ఉండటంతో పొగాకు సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

ఫిబ్రవరి నుంచి కోతలు

అక్టోబర్, నవంబర్ నెలల్లో మొక్కలు నాటితే ఫిబ్రవరి నెలాఖరు నుంచి కోతలు ప్రారంభమవుతాయి. నాటుపొగాకు కోతలు పూర్తయిన తరువాత రైతులు పొగాకును పందిళ్లు కట్టి ఆరబెడతారు. ఆరిన పొగాకు బేళ్లను మండెలు వేసి తిరగేస్తారు. పొగాకును ఏలూరు, విజయవాడ, గన్నవరం ప్రాంతాల్లోని వ్యాపారులు కొనుగోలు చేస్తారు. పొగాకు సాగుకు ఎకరాకు ఇప్పటి వరకు దాదాపు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టారు. సాగు మొత్తానికి రూ.80 వేల నుంచి రూ.ఒక లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. గతేడాది నాటు పొగాకు పుట్టి (227 కిలోలు లేక 112 తాళ్లు)కి రూ.50 వేలు ధర పలకడంతో ఈ ఏడాది రైతులు నాటు పొగాకు సాగు వైపు మొగ్గుచూపారు. ఎకరాకు నాలుగు పుట్టిలు దిగుబడి వస్తుంది.

లాభాలు వస్తాయనే సాగు



వాణిజ్య పంటల్లో మిగిలిన పంటల కంటే నాటు పొగాకు పంటకు లాభాలు ఎక్కువ వస్తాయి. అనాదిగా పూరీకుల నుంచి నాటు పొగాకు సాగు చేస్తూ వస్తున్నాం. గత 20 ఏళ్లుగా నాటు పొగాకు సాగు చేస్తున్నా. ఈ ఏడాది ఐదెకరాల్లో సాగు చేశా. ఈ పంట సాగుకు నేల కూడా అనుకూలం.

– పేరుబోయిన వెంకటేశ్వరరావు, ముసునూరు

మంచి ధరపై ఆశ



మంచి ధర వస్తుందనే రైతులు నాటు పొగాకు సాగు చేస్తున్నారు. నియోజకవర్గంలో మిగిలిన మండలాల కంటే ఆగిరిపల్లిలో కొద్దిగా ఎక్కువ విస్తీర్ణంలో రైతులు నాటు పొగాకు సాగు చేస్తున్నారు.

– జి.విద్యాసాగర్, వ్యవసాయ సహాయ సంచాలకులు, నూజివీడు

నియోజకవర్గంలో వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉండటంతో బోర్లు ఉన్న రైతులు నాటు పొగాకును సాగు చేస్తున్నారు.

పెరిగిన కౌలు ధరలు

పలువురు చిన్న, సన్నకారు రైతులు కౌలుకు తీసుకొని నాటు పొగాకు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కౌలు ధరలు పెరిగాయని, ఎకరాకు రూ.25 వేలు కౌలు చెల్లించాల్సి వస్తోందని కౌలు రైతులు పేర్కొంటున్నారు. ధర కలిస్తే నాటు పొగాకు సాగు బాగానే ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బాలల హక్కులపై విస్తృత ప్రచారం
సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం



నూజివీడు: బాలల హక్కులపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా పంచుకునేందుకు వీలు కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం అన్నారు. స్థానిక నెహ్రూపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్‌లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ పిల్లల సంక్షేమాన్ని, హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 14 ఏళ్ల వయస్సు నిండే వరకు ప్రతి ఒక్కరూ పాఠశాలలోనే ఉండాలని, బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుపల్లి సత్యప్రకాష్, న్యాయవాది గోపీనాథ్, వార్డెన్లు ఉషారాణి, వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

గంపలగూడెం: యూటీఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 24న జరుగుతుందని, మహాసభకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పోతురాజు ఏడుకొండలు కోరారు. జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గంపలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యూటీఎఫ్ నాయకులు జి. కోటేశ్వరరావు, కె. రాధాకృష్ణ, కృష్ణయ్య, డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

గ్రంథాలయాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మైలవరం: గ్రంథాలయాల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పొందాలని ప్రవాసాంధ్రులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల గౌరవాధ్యక్షులు లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తమ పిల్లలు గ్రంథాలయానికి వచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలు తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

జి.కొండూరులో..

జి.కొండూరు శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్లు రత్నకుమారి, సుంకర దుర్గాప్రసాద్, గాంధీ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి వి. విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం మండల శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. రెడ్డిగూడెం ఎస్ఐ మోహనరావు, గ్రంథాలయాధికారి కొండపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

- **మైలవరం:** మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ జె.రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **చాట్రాయి:** చనుబండ గ్రంథాలయంలో వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వారం రోజుల పాటు విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీకాంత్, మోంపూడి శ్రీనివాసరావు, చనుబండ 2 ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చనుబండలో సాధించిన బహుమతులు, సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

- **తిరువూరు:** స్థానిక గ్రేడ్ 1 గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యాధికారి గార్గేయ, గ్రంథాలయాధికారి పద్మావతి పాల్గొన్నారు.
- **నూజివీడు:** గ్రంథాలయాలు ఆధునిక ఆలయాలని, వాటికి పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మార్ అప్పారావు కాలేజీ పీజీ కేంద్రం ప్రిన్సిపాల్ లావణ్యలత అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వివిధ పోటీల విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెమెంటోలు అందజేశారు.

గొల్లపల్లిలో..

మండలంలోని గొల్లపల్లి గ్రంథాలయంలో బుధవారం పలు పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బావిశెట్టి వీరయ్య చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి డొక్కు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కొండపల్లి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రముఖ వైద్యులు మామిడి సీతారామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి కామేశ్వరరావు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం. శివలీల, గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



తిరువూరు గ్రంథాలయంలో విజేతలకు బహుమతి ప్రదానం



కొండపల్లి శాఖా గ్రంథాలయంలో విజేతలతో అతిథులు

- **గంపలగూడెం:** గంపలగూడెం, పెనుగొలను శాఖ గ్రంథాలయాల్లో వారోత్సవాలు బుధవారం ముగిశాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులను సర్పంచులు కోట పుల్లమ్మ, సంగెపు లలిత అందజేశారు.
- **ముసునూరు:** మండలంలోని గోపవరం గ్రంథాలయ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- **ఆగిరిపల్లి:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎంఈఓ సర్వేశ్వరరావు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ యోహాను, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పుష్పలత, సిబ్బంది పాల్గొన్నారు.

శోభనాచల స్వామి హుండీ కానుకల లెక్కింపు

ఆగిరిపల్లి: శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను దేవదాయ శాఖ అధికారులు బుధవారం లెక్కించారు. ఏడు నెలలకు గాను రూ.2,60,830, సత్రం సెంటర్లోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం సంవత్సరం హుండీ ఆదాయం రూ.99,800 లభించిందని ఆలయ కార్యనిర్వహణాధికారి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో గన్నవరం డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనురాధ, ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంతకృష్ణ, శ్రీనివాస్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ నిధులతో రోడ్ల అభివృద్ధి

చాట్రాయి: జనార్దనవరం, ఆరుగొలనుపేట గ్రామ పంచాయతీ నిధులతో బుధవారం రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టారు. రెండు గ్రామాల మధ్య ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు, గ్రామాల్లోని రోడ్లు ఇరుకుగా ఉండి గుంతలు పడటంతో ఆర్అండ్‌బీ అధికారులు మార్కింగ్ ఇచ్చి రోడ్లను వెడల్పు చేస్తున్నారు. కార్యక్రమంలో కలకొండ భాస్కరరావు, పామర్తి నాగేశ్వరరావు, ఆరుగొలనుపేట సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

మైలవరం: విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు మైలవరం రాజా ఎస్వీ ఆర్‌జీ నరసింహారావు కల్యాణ మండపంలో గురువారం జరుగుతుందని విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.వసంతరావు బుధవారం తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సదస్సు నిర్వహిస్తామని చెప్పారు.

వాటర్ పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు పోస్టాఫీస్ రోడ్డులో తాగునీటి పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు బుధవారం చేపట్టారు. వార్డు కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ గుడ్‌మార్నింగ్ కొండపల్లి కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించారు. స్థానికుల ద్వారా తాగునీటి పైపుల లీకేజీ సమస్య తెలుసుకున్న ఆయన స్పందించారు. సిబ్బందిచే లీకేజీలను సరిచేయించారు. కొన్ని చోట్ల నూతన పైపులు ఏర్పాటు చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో మరమ్మతులు చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

ఆగిరిపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని డీఎస్పీ కేఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. యువహో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని తోటపల్లి హిల్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. మారుమూల గ్రామాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయాలన్న లక్ష్యంతో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని డీఎస్పీ తెలిపారు. నూజివీడు సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హైస్కూళ్లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. పోలీసుల విధి నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ శుభశేఖర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ ప్రసాద్

బాలల హక్కులపై అవగాహన

నూజివీడు: బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆర్డీఓ మోవిడి వాణి అన్నారు. ప్రపంచ బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం పట్టణంలోని స్నేహ రైడ్స్ సంస్థ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ ఆవిష్కరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ పిల్లలకు జీవించే హక్కు, చదువుకునే హక్కు, స్వేచ్ఛా హక్కు ఉంటాయని, వాటికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు. బాల్య వివాహాలు నేరమని, బాలలతో పని చేయించడం, పనిలో పెట్టడం కూడా నేరమన్నారు. వాటికి చట్ట ప్రకారం శిక్షలున్నాయని వివరించారు. బాలల హక్కులను పరిరక్షించేందుకే ప్రతి ఏటా నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్నేహ రైడ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బసవరాజు నగేష్, సంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా గుర్రాలమ్మ, గుర్రాలయ్య స్వామి కల్యాణం

ముసునూరు: కొర్లగుంటలో గుర్రాలమ్మ సమేత గుర్రాలయ్య స్వామి వారి కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది. స్వామి వారిని పెళ్లి కుమారునిగా ముస్తాబుచేసి కల్యాణ మండపంలోని పీటలపై కూర్చోబెట్టి, అమ్మవారిని పెళ్లి కూతురుగా ముస్తాబు చేసి తీసుకొచ్చి అర్చకులు వేదాంతం లక్ష్మీ నరసింహాచార్యులు కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు ఎం. నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీపీ కొండా దుర్గా భవానీ వెంకట్రావు దంపతులు, జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ కె.రాజా నాయన తదితరులు స్వామి వార్లను దర్శించుకున్నారు. కోలాటాలు, చెక్క భజనలు ఆకట్టుకున్నాయి.



బెల్లపు ఊట ధ్వంసం

నూజివీడు /ఆగిరిపల్లి: స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల్లో బుధవారం నిర్వహించిన దాడుల్లో 5,700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య తెలిపారు. చాట్రాయి మండలం పోతనపల్లిలో 4,500 లీటర్ల బెల్లపు ఊట, ఆగిరిపల్లి మండలం సింగన్నగూడెంలో నిర్వహించిన దాడుల్లో 1,200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారని చెప్పారు. లావూరి కోమటి వద్ద 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

ముసునూరు: బాలిక అదృశ్యంపై ఫిర్యాదు అందింది. ఎస్ఐ ఎం. చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. రమణక్కపేటకు చెందిన బాలిక (17) మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు యువతి తల్లి ముసునూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దుప్పట్ల పంపిణీ

తిరువూరు: సత్య సాయిబాబా జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సత్య సాయి సేవా మందిరంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాబా మందిర సభ్యులు ప్రసాదరావు, భారతి 99 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ నెల 23న సత్యసాయి జయంతి కార్యక్రమాన్ని మందిరంలో నిర్వహిస్తామని కన్వీనర్ దామెర ప్రభాకరరావు తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రాల పరిశీలన

మైలవరం: ఆర్భాటంగా ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉంటున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు విమర్శించారు. మైలవరం ఏఎంసీలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 15 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రకరకాల సాకులు చెప్పి రైతులను గుంటూరు యార్డుకు వెళ్లాలని సూచిస్తున్నారని, మైలవరం నుంచి గుంటూరుకు వెళ్లడం రైతుకు సాధ్యమేనా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అమ్ముకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

తిరువూరు: యూటీఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను బుధవారం తిరువూరులో ఆవిష్కరించారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షురాలు అపర్ణ, ప్రమీల, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైలు మార్గం మంజూరు చేయాలి

ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు: దీర్ఘకాలంగా వెనుకబడిన తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి రైలు మార్గం మంజూరు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. తిరువూరుకు చుట్టుపక్కల ఉన్న పట్టణాలన్నింటికీ రైలు సౌకర్యం ఉందని, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన తిరువూరు అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతోకాలంగా ప్రతిపాదనలకే పరిమితమైన కొండపల్లి–కొత్తగూడెం రైలుమార్గాన్ని నూతన అమరావతి రైలు మార్గంతో అనుసంధానిస్తే ఎంతో అనువుగా ఉంటుందని చెప్పారు.

27 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తిరువూరు ఆర్డీఓ మాధురి

తిరువూరు: ఖరీఫ్ ధాన్యాన్ని రైతులు విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని తిరువూరు ఆర్డీఓ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు మండలాల్లో 27 కేంద్రాలను ప్రారంభించామని, ఇంతవరకు రైతుల నుంచి 2,184 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. తిరువూరు మండలంలో 9, ఎ.కొండూరులో 4, గంపలగూడెంలో 2, రెడ్డిగూడెంలో 3, విస్సన్నపేటలో 9 కేంద్రాలను ఇప్పటివరకు ప్రారంభించామన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు రూ.5 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.4.28 కోట్లు చెల్లించామని చెప్పారు.

వీఆర్వో అశోక్ ఆచూకీ లభ్యం



ఇబ్రహీంపట్నం: చనిపోతున్నట్లు సూసైడ్ లెటర్ రాసి అదృశ్యమైన వీఆర్వో పెసరమిల్లి అశోక్ ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. అతనిని అదుపులోకి తీసుకుని నందిగామ ఆర్డీవో బాలకృష్ణ ఎదుట బుధవారం హాజరుపరిచారు. తన చావుకు మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ వరప్రసాద్ కారణమంటూ ఉద్యోగుల గ్రూప్‌లో సూసైడ్ లెటర్ పోస్ట్ చేయడంతో ఇబ్రహీంపట్నం రెవెన్యూ సిబ్బంది నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలోని అశోక్ ఇంటికి మంగళవారం వెళ్లి వాకబు చేశారు. విషయం వీఆర్వో భార్య పెసరమిల్లి దివ్యకు వివరించారు. సోమవారం రాత్రి నుంచి తన భర్త అశోక్ కనిపించడం లేదని అతని భార్య దివ్య నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు నందిగామ ప్రాంతంలో అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆర్డీవో, ఇతర అధికారుల సమక్షంలో పోలీసులు అతని వాఙ్మూలం తీసుకున్నారు. అశోక్‌తో పాటు భార్య దివ్య కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అశోక్ ఆచూకీ లభ్యం కావడంతో ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మైలవరం: జాతీయ ఫెన్సింగ్ పోటీలకు మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికయ్యారని కళాశాల పీడీ మేజర్ మన్నే స్వామి తెలిపారు. కళాశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఏ చదువుతున్న సీతయ్య కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడన్నారు. త్వరలో జమ్మూ కశ్మీర్‌లో జరుగనున్న జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. విద్యార్థి సీతయ్యను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

రేపు ఉపాధి గ్రామ సభలు

ఇబ్రహీంపట్నం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల పునఃపరిశీలనకు ప్రత్యేక గ్రామ సభలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునీత శర్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిలుకూరు, దాములూరు, ఈలప్రోలు, గుంటుపల్లి, కేతనకొండ, కొటికలపూడి, కాచవరం, జూపూడి, మూలపాడు, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు జరుగుతాయన్నారు.

కుక్కల బెడద నివారించాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాల్టీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధికుక్కల బెడద నివారించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు మున్సిపాల్టీ కార్యాలయంలో కమిషనర్ పి.శ్రీనివాసరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కుక్కకాటుకు గురైన వారు వైద్యం కోసం స్థానిక పీహెచ్‌సీకి వెళితే అక్కడ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

తిరువూరు: సత్య సాయిబాబా జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సత్య సాయి సేవా మందిరంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాబా మందిర సభ్యులు ప్రసాదరావు, భారతి 99 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ నెల 23న సత్యసాయి జయంతి కార్యక్రమాన్ని మందిరంలో నిర్వహిస్తామని కన్వీనర్ దామెర ప్రభాకరరావు తెలిపారు. బాబా మందిర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా నాటు పొగాకు సాగు

- ఇసుక నేలలు అనుకూలం
- నూజివీడులో 600 ఎకరాల్లో సాగు
- గిట్టుబాటు ధర, లాభాలతో ఆసక్తి

నూజివీడు: రబీ సీజన్‌లో భాగంగా నియోజకవర్గంలో రైతులు నాటు పొగాకు సాగు చేపట్టారు. నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల్లో అక్టోబర్ నుంచి నాటు పొగాకు సాగు చేయడం ఆనవాయితీగా వస్తోంది. నాటు పొగాకు సాగుకు ఇసుక నేలలు అనుకూలమైనవి. ఈ నేలల్లో అక్టోబర్ ప్రారంభంలో పొగాకు నారుమడులు పోసి ఆ తరువాత పొలాలను సిద్ధం చేసి పొగాకు మొక్కలు నాటుతారు. కొద్దిరోజులుగా పొగాకు సాగు పనులు గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి, బోర్వంచ, కొన్నంగుంట, కొత్తూరు తదితర గ్రామాలు, ముసునూరు మండలం ముసునూరు, సింహాద్రిపురం, కొర్లగుంట, కాట్రేనిపాడు, గోపవరం, గుడిపాడు, గుళ్లపాడు తదితర గ్రామాలు, చాట్రాయి మండలం జనార్దనవరం, ఆరుగొలనుపేట, తుమ్మగూడెం, చిత్తపూరు, కొత్తగూడెం, మర్లపాలెం, సోమవరం గ్రామాలు, ఆగిరిపల్లి మండలం ఈదర, శోభనాపురం, అడవినెక్కలం, కొత్తసూరవరం, పాత సూరవరం, చిన్నాగిరిపల్లి, తోటపల్లి తదితర గ్రామాల్లో నాటు పొగాకు సాగు చేస్తున్నారు. దాదాపు 600 ఎకరాల్లో నాటు పొగాకు సాగవుతోంది. సుమారు ఐదు నెలల్లోనే చేతికి వచ్చే పంటతో ఆదాయం కూడా బాగుంటుంది. ఎకరాకు రూ. 50 వేల నుంచి లక్ష వరకు ఆదాయం లభిస్తుండటం, ఇక్కడి నేలలు సాగుకు అనుకూలంగా ఉండటంతో పొగాకు సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.



పోతురెడ్డిపల్లిలో నాటేందుకు సిద్ధంగా ఉన్న పొగాకు నారుమడి



బోర్వంచలో రైతులు సాగు చేసిన నాటు పొగాకు

ఫిబ్రవరి నుంచి కోతలు

అక్టోబర్, నవంబర్ నెలల్లో మొక్కలు నాటితే ఫిబ్రవరి నెలాఖరు నుంచి కోతలు ప్రారంభమవుతాయి. నాటు పొగాకు కోతలు పూర్తయిన తరువాత రైతులు పొగాకును పందిళ్లు కట్టి ఆరబెడతారు. ఆరిన పొగాకు బేళ్లను మండెలు వేసి తిరగేస్తారు. పొగాకును ఏలూరు, విజయవాడ, గన్నవరం ప్రాంతాల్లోని వ్యాపారులు కొనుగోలు చేస్తారు. పొగాకు సాగుకు ఎకరాకు ఇప్పటి వరకు దాదాపు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టారు. సాగు మొత్తానికి రూ.80 వేల నుంచి రూ.ఒక లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. గతేడాది నాటు పొగాకు పుట్టి (227 కిలోలు లేక 112 తాళ్లు)కి రూ.50 వేలు ధర పలకడంతో ఈ ఏడాది రైతులు నాటు పొగాకు సాగు వైపు మొగ్గుచూపారు. ఎకరాకు నాలుగు పుట్టిలు దిగుబడి వస్తుంది.

లాభాలు వస్తాయనే సాగు



వాణిజ్య పంటల్లో మిగిలిన పంటల కంటే నాటు పొగాకు పంటకు లాభాలు ఎక్కువ వస్తాయి. అనాదిగా పూర్వీకుల నుంచి నాటు పొగాకు సాగు చేస్తున్నాం. గత 20 ఏళ్లుగా నాటు పొగాకు సాగు చేస్తున్నా. ఈ ఏడాది ఐదెకరాల్లో సాగు చేశా. ఈ పంట సాగుకు నేల కూడా అనుకూలం.

– పేరుబోయిన వెంకటేశ్వరరావు, ముసునూరు

మంచి ధరపై ఆశ



మంచి ధర వస్తుందనే రైతులు నాటు పొగాకు సాగు చేస్తున్నారు. నియోజకవర్గంలో మిగిలిన మండలాల కంటే ఆగిరిపల్లిలో కొద్దిగా ఎక్కువ విస్తీర్ణంలో రైతులు నాటు పొగాకు సాగు చేస్తున్నారు.

– జి.విద్యాసాగర్, వ్యవసాయ సహాయ సంచాలకులు, నూజివీడు

నియోజకవర్గంలో వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉండటంతో బోర్లు ఉన్న రైతులు నాటు పొగాకును సాగు చేస్తున్నారు.

పెరిగిన కౌలు ధరలు

పలువురు చిన్న, సన్నకారు రైతులు కౌలుకు తీసుకుని నాటు పొగాకు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కౌలు ధరలు పెరిగాయని, ఎకరాకు రూ.25 వేలు కౌలు చెల్లించాల్సి వస్తోందని కౌలు రైతులు పేర్కొంటున్నారు. ధర కలిస్తే నాటు పొగాకు సాగు బాగానే ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బాలల హక్కులపై విస్తృత ప్రచారం



నూజివీడు: బాలల హక్కులపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా పంచుకునేందుకు వీలు కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం అన్నారు. స్థానిక నెహ్రూపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్‌లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ పిల్లల సంక్షేమాన్ని, హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 14 ఏళ్ల వయస్సు నిండే వరకు ప్రతి ఒక్కరూ పాఠశాలలోనే ఉండాలని, బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుపల్లి సత్యప్రకాష్, న్యాయవాది గోపీనాథ్, వార్డెన్లు ఉషారాణి, వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య, లలిత కళల్లో విద్యార్థుల ప్రతిభ

చాట్రాయి: సీఎస్‌పీ 14వ సాహిత్య లలిత కళల పోటీల్లో మండలంలోని చాట్రాయి ఆర్‌సీఎం యూపీ స్కూల్ విద్యార్థులు విజేతగా నిలిచారు. ఈ నెల 16, 17 తేదీల్లో మంగళగిరి నిర్మల పాఠశాలలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఈ పోటీల్లో కేటగిరి–3లో ప్రతిభ కనబర్చారు. వీరిని యూపీ స్కూల్ హెచ్‌ఎం సిస్టర్ పెరియనాయకి, కరస్పాండెంట్ సిస్టర్లు పాల్, జెసింత అభినందించారు.

గ్రంథాలయాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మైలవరం: గ్రంథాలయాల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పొందాలని ప్రవాసాంధ్రులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల గౌరవాధ్యక్షులు లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తమ పిల్లలు గ్రంథాలయానికి వచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలు తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

జి.కొండూరులో..

జి.కొండూరు శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్లు రత్నకుమారి, సుంకర దుర్గాప్రసాద్, గాంధీ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి వి. విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం మండల శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. రెడ్డిగూడెం ఎస్‌ఐ మోహనరావు, గ్రంథాలయాధికారి కొండపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ జె.రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- **చాట్రాయి:** చనుబండ గ్రంథాలయంలో వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వారం రోజుల పాటు విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీకాంత్, మోంపూడి శ్రీనివాసరావు, చనుబండ 2 ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చనుబండలో సాధించిన బహుమతులు, సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

- **తిరువూరు:** స్థానిక గ్రేడ్ 1 గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యాధికారి గార్గేయ, గ్రంథాలయాధికారి పద్మావతి పాల్గొన్నారు.
- **నూజివీడు:** గ్రంథాలయాలు ఆధునిక ఆలయాలని, వాటికి పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మార్ అప్పారావు కాలేజీ పీజీ కేంద్రం పిన్సిపాల్ లావణ్యలత అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వివిధ పోటీల విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెమెంటోలు అందజేశారు.

గొల్లపల్లిలో..

మండలంలోని గొల్లపల్లి గ్రంథాలయంలో బుధవారం పలు పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బావిశెట్టి వీరయ్య చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి డొక్కు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కొండపల్లి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రముఖ వైద్యులు మామిడి సీతారామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి కామేశ్వరరావు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం. శివలీల, గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.
- **గంపలగూడెం:** గంపలగూడెం, పెనుగొలను శాఖ గ్రంథాలయాల్లో వారోత్సవాలు బుధవారం ముగిశాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులను సర్పంచులు కోట పుల్లమ్మ, సంగెపు లలిత అందజేశారు.
- **ముసునూరు:** మండలంలోని గోపవరం గ్రంథాలయ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- **ఆగిరిపల్లి:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎంఈఓ సర్వేశ్వరరావు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ యోహాను, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పుష్పలత, సిబ్బంది పాల్గొన్నారు.



తిరువూరు గ్రంథాలయంలో విజేతలకు బహుమతి ప్రదానం



కొండపల్లి శాఖా గ్రంథాలయంలో విజేతలతో అతిథులు

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

ఐడియాస్ సేవా సంస్థ డైరెక్టర్ శౌరి

తిరువూరు: బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని ఐడియాస్ సేవా సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి అన్నారు. స్థానిక రాజుపేట డ్రీమ్ ఇండియా స్కూల్లో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. బాలల హక్కులపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బాలలపై వేధింపులు, లైంగికదాడి, బాలలను కార్మికులుగా వినియోగించడం, చదువుకు దూరం చేయడం వంటివి అరికట్టడానికి ప్రతి పౌరుడూ కృషి చేయాలని అవ్వారి శౌరి సూచించారు. వేధింపులకు గురైన బాలలను ఆదుకునేందుకు 1098 చైల్డ్ లైన్ నంబర్ సేవలు పొందవచ్చన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోస్టరు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చిరు వ్యాపారులకు శిక్షణ

మైలవరం: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలని, తద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ప్రోగ్రామ్ మేనేజర్ పర్సా వెంకట్ అన్నారు. జి.కొండూరు ఎస్సీ కాలనీలో గైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు సూక్ష్మ, చిన్న మధ్య తరగతుల వారికి వ్యాపార అభివృద్ధి కోసం శిక్షణా తరగతులు బుధవారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్ది వారికి వివిధ బ్యాంకుల ద్వారా చేయూత ఇచ్చేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. శిక్షణా తరగతులు ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బట్టపర్తి రాజు, ప్రోగ్రామ్ మేనేజర్ పర్సా వెంకట్, కో–ఆర్డినేటర్ ఎస్. రామారావు, జె. సురేష్ పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా పత్తి కొనుగోలు కేంద్రాలు

రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు విమర్శ

మైలవరం: ఆర్భాటంగా ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉంటున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు విమర్శించారు. మైలవరం ఏఎంసీలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 15 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రకరకాల సాకులు చెప్పి రైతులను గుంటూరు యార్డుకు వెళ్లాలని సూచిస్తున్నారని, మైలవరం నుంచి గుంటూరుకు వెళ్లడం రైతుకు సాధ్యమేనా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అమ్ముకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇకనైనా ఎమ్మెల్యే కళ్లు తెరచి బయ్యర్‌లను తీసుకువచ్చి పత్తిని కొనుగోలు చేయించాలని, లేకుంటే ఈ నెల 28న ఏఎంసీ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

26న ధర్నాను విజయవంతం చేయండి

రైతాంగ సమస్యలపై ఈ నెల 26న విజయవాడలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులను కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసు, కరపత్రాలు పంపిణీ చేశారు.

మద్యం సీసాలు స్వాధీనం

మైలవరం: వెల్వడం గ్రామానికి చెందిన పొదిలి చంటి అనధికారికంగా మద్యం అమ్ముతుండగా అతని నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జె. శ్రీనివాస్ తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలో బుధవారం దాడు లు నిర్వహించామన్నారు. ఐదుగురు పాత ముద్దాయిలను జి. కొండూరు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని చెప్పారు. దాడుల్లో ఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. సీఐ మాట్లాడుతూ మద్యం అక్రమ విక్రయాలు సహించేది లేదన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఎస్ఐ సతీష్‌కుమార్

మైలవరం: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జి.కొండూరు ఎస్ఐ కె. సతీష్‌కుమార్ అన్నారు. జి.కొండూరు మండలం చెవుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగితే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కేఎస్‌జే లక్ష్మి, పీఈటీ చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

మైలవరం: విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు మైలవరం రాజా ఎస్వీఆర్‌జీ నరసింహారావు కల్యాణ మండపంలో గురువారం జరుగుతుందని విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.వసంతరావు బుధవారం తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సదస్సు జరుగుతుందన్నారు. కార్యక్రమానికి విజయవాడ డివిజన్ పరిధిలోని మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, చందర్లపాడు, వీరులపాడు మండలాల విద్యుత్ వినియోగదారులు హాజరై సమస్యలు, ఫిర్యాదులను రాతపూర్వకంగా చైర్ పర్సన్‌కు తెలియజేయవచ్చన్నారు.

వాటర్ పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు పోస్టాఫీస్ రోడ్డులో తాగునీటి పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు బుధవారం చేపట్టారు. వార్డు కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ గుడ్‌మార్నింగ్ కొండపల్లి కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించారు. స్థానికుల ద్వారా తాగునీటి పైపుల లీకేజీ సమస్య తెలుసుకున్న ఆయన లీకేజీలను సరిచేయించారు. కొన్ని చోట్ల నూతన పైపులు ఏర్పాటు చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో మరమ్మతులు చేయించారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

గంపలగూడెం: యూటీఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 24న జరుగుతుందని, మహాసభకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పోతురాజు ఏడుకొండలు కోరారు. జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గంపలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ కె. రాధాకృష్ణ, కృష్ణయ్య, డేవిడ్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **తిరువూరు:** యూటీఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను బుధవారం తిరువూరులో ఆవిష్కరించారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షురాలు అపర్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రమీల, నాగేశ్వరరావు పాల్గొన్నారు.